విశాలాంధ్ర గుంటూరు జిల్లా

రూ.10 వేల సాగు సహాయం అందించాలి

విశాలాంధ్ర-తాడికొండ : తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు రూ.10 వేల సాగు సహాయం అందించాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు ప్రభుత్వాన్ని కోరారు. వారు మాట్లాడుతూ రెండు ఎకరాలు పైబడి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రూ.20 వేలు ఇవ్వాలని కోరారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు, కౌలు రైతుకు 90 శాతం సబ్సిడీపై ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అందించాలని కోరారు. 50ఏళ్లు నిండిన ప్రతి రైతుకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాడికొండ గ్రామపంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసులు రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతులు బండ్లమూడి బోసు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-మంగళగిరి : అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి, కార్పొరేషన్ కమిషనర్ శారద దేవి, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హమాలీ మృతి

విశాలాంధ్ర-తాడికొండ : ప్రమాదవశాత్తు కృష్ణా నదిలో పడి హమాలి మృతి చెందిన సంఘటన. సేకరించిన వివరాల ప్రకారం తాడికొండకు చెందిన తాడిబోయిన ప్రభాకర్ రావు(34) అనే వ్యక్తి మార్కెట్ యార్డు సివిల్ సప్లై గోడౌన్లో హమాలీగా పనిచేస్తున్నాడు. ఈనెల రెండవ తేదీ ఆదివారం పది మంది హమాలీలు అచ్చంపేట మండలం గింజపల్లి తండా వద్ద సత్తెమ్మ తల్లిని దర్శనం చేసుకునేందుకు వెళ్లారు. దర్శనం అనంతరం మాదిపాడు బల్లకట్టు మీదుగా రామపురం నరసింహస్వామి దేవస్థాన వద్దకు చేరుకున్నారు. పక్కనే ఉన్న కృష్ణా నదిలోకి దిగి ప్రమాదవశాత్తు మరణించాడు. జాలర్లు మంగళవారం శవాన్ని బయటకు తీశారు. మృతునికి భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. సత్తెనపల్లిలో శవ పంచనామా అనంతరం స్వగ్రామం తాడికొండకు తీసుకొచ్చారు. కుటుంబాన్ని హమాలీల నాయకులు ముప్పాల శివశంకర్ రావు, కలవకొలను సాంబయ్య, తాడిపోయిన రమేష్, రేపూడి శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విజ్ఞాన్‌లో విద్యా విధానంపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి బీఎస్సీ, బీసీఏ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంపై ప్రత్యేక అవగాహనా సదస్సును ఈ నెల 7వ తేదిన గుంటూరు, పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనురాధ ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని.. వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ కోరారు. వివరాలకు 9866399808లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

డెంగీ వ్యాధిని నివారిద్దాం

విశాలాంధ్ర-కొల్లిపర : ఆషాడే సందర్భంగా మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా కార్యకర్తలకు డెంగీ వ్యాధిపై అవగాహన కలిగించి, నివారణ చర్యల గురించి వైద్యాధికారి డాక్టర్ వేముల ప్రియాంక తెలిపారు. దోమ లార్వాలను నిర్మూలిద్దాం, దోమతెరలు వాడాలని, దోమల అభివృద్ధిని నివారిద్దాం, దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులు అనే నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. మంచినీటి నిల్వలలో డెంగ్యూ దోమలు అభివృద్ధి చెందుతాయని, ఫ్రిజ్‌లు, కూలర్లు, పూల కుండీలలో నిల్వ నీటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజఆరోగ్యఅధికారిణి దాసరుస్వరూపరాణి, ఆరోగ్యవిస్తరణాధికారి వంగర బుజ్జిబాబు, హెల్త్ విజిటర్ బెజ్జం దవనం, ఎస్.ఉషారాణి, పి.భాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ గంగవరపు శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు వేములక్ష్మి, పి.కుసుమ, మార్తమ్మ, శ్యామ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు గ్రామ సీపీఐ కార్యాలయంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు మాట్లాడారు. దేశ స్వతంత్రం కోసం యుక్త వయసులో వీరోచిత పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అల్లూరి అని కొనియాడారు. సీతారామరాజు ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆయన అడుగుజాడల్లో మనందరం పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి రామినేని రామారావు, రామినేని నరసింహారావు, రామినేని భగత్, కోట రత్నకుమారి, రావిపాటి సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-చేబ్రోలు: అక్రమంగా నిల్వ ఉంచిన 14.5 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నామని విజిలెన్స్ సీఐ శ్రీహరిరావు పేర్కొన్నారు. విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాలు చేబ్రోలు పట్టణంలోని కొత్త రెడ్డి పాలెంలో రంగారెడ్డికి చెందిన గౌడమ్‌ను గిరీష్ అద్దెకు తీసుకొని అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేశారు. విజిలెన్ అధికారులకు వచ్చిన సమాచారంతో మంగళవారం దాడులు నిర్వహించి గౌడమ్ లో నిల్వ ఉంచిన 14.5 క్వింటాళ్ళను స్వాధీనం చేసుకున్నామన్నారు. బియ్యాన్ని స్థానిక డీలర్‌కు అప్పగించామన్నారు. గౌడవ్‌ను అద్దెకు తీసుకోని రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన గిరీష్ పై 6(ఏ)కేసు, క్రిమినల్ కేసు నమోదు చేశామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఎక్కడైన ఎవ్వరైన పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని నిల్వ చేసిన, అక్రమంగా తరలిస్తున్న విజిలెన్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

జగనన్న సురక్షా ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-చేబ్రోలు: జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. చేబ్రోలులోని సచివాలయంలో జగనన్న సురక్షా పథకంలో గ్రామస్తులు దరకాస్తు చేసుకున్న సర్టిఫికేట్స్‌ను అందించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే ప్రతి ప్రభుత్వ పథకాలు పేదలకు అందిస్తుందన్నారు. ఇప్పటికి ప్రభుత్వ పథకాలు అందని వారి కోసం ప్రభుత్వం సర్వే చేస్తుందన్నారు. ధృవీకరణ పత్రాల కోసం ప్రజలు సచివాలయాల చుట్టు తిరగకుండ వాలంట్రీల తోనే సచివాలయంలోనే కొన్ని సర్టిఫికేట్లు అందిస్తుందన్నారు. గత వారం రోజులుగా ఇంటింటికి సర్వే చేసి వారికి అవసరమైన సర్టిఫికేట్లు కు దరకాస్తు చేయించామన్నారు. వారికి సర్టిఫికేట్లు అందిస్తున్నామన్నారు. వాలంట్రీల పనితీరు పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సీఈఓ, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అల్లూరి సీతారామరాజుకు ఘననివాళి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, జడ్పీ సీఈఓ మోహనరావు, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మదుసూదనరావు, డీఎంహెచ్ఓ డా.శ్రావణబాబు, జిల్లా భూగర్భజలవనరులశాఖ ఉప సంచాలకులు వందనం, జిల్లా విభిన్నప్రతిభావంతుల శాఖ సహాయ సంఛాలకులు సువార్త, కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్రరావు, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. తొలుత నాజ్ సెంటరులోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫా, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్ పర్సన్ మందపాటి శేషగిరి రావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురోషోత్తం పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో: నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి డిప్యూటీ మేయర్ వజ్రబాబు, డిప్యూటీ కమిషనర్ పెద్ది రోజా పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ శివన్నారాయణ, వివిధ విభాగాల సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలోని న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఏఎల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె.నరసింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి సత్యనారాయణ, దాసరి ఉమామహేశ్వరరావులు మాట్లాడారు. న్యాయవాదులు పరిరక్షణ చట్టం అమలు చేయాలని, యువ న్యాయవాదులకు లా నేస్తం ప్రతి నెల క్రమం తప్పకుండా విడుదల చేయాలని, న్యాయవాదుల ఫండింగ్ ఇవ్వవలసిన రూ.75 కోట్లు వెంటనే విడుదల చేయాలని, న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్‌ను రూ.10 లక్షలకు పెంచాలని, న్యాయవాదులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. చనిపోయిన న్యాయవాద కుటుంబాలకు ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాండ్ పెండింగ్ బకాయిలు రూ.30 కోట్లు వెంటనే విడుదల చేసి న్యాయవాద కుటుంబాలను ఆదుకోవాలన్నారు. న్యాయవాదులకు పర్మనెంట్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ముప్పై ఐదు సంవత్సరాలు నిండిన న్యాయవాదులకు కూడా వెల్ఫేర్ ఫండ్ అవకాశం కల్పించాలని అన్నారు. కొత్త కోర్టు భవనాలను పూర్తిచేసి న్యాయవాదులకు అందుబాటులోకి తేవాలని కోరారు. కోర్టులలో కనీసం మంచినీరు, పార్కింగ్ వంటి సరైన సదుపాయాలు లేక న్యాయవాదులు కక్షదారులు ఇబ్బందిపడుతున్నారని, ఆయా సదుపాయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్నటువంటి అన్ని పోస్టులను భర్తీ చేసి మెరుగైన న్యాయ సేవలను అందించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యల్ని పరిష్కరించని పక్షంలో ఐఏఎల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పర్చూరు కుమారి నంద, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దా సత్యనారాయణ, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుంజి రమేష్, ఐఏఎల్ సభ్యులు న్యాయవాదులు కె.అంబికా, తిరుపతమ్మ, ఎం.వెంకటరమణ, పి.ఇంద్రజ, కవిత, రత్న, వసంత లక్ష్మి, మల్లికార్జున, వై.రాజు, నెమలికంటి జింబో, కె.నరసింహం, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించడమే సురక్షా లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మిగిలిపోయిన అర్హులు, సమస్యలను గుర్తించి, వారికి ప్రభుత్వ సేవలు అందేలా చేయడమే జగనన్న సురక్షా కార్యక్రమం లక్ష్యమని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. శనివారం స్థానిక కెవిపి కాలనీ మెయిన్ రోడ్ అంబేద్కర్ భవన్ ప్రాంతంలో ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎంఎల్ఏ మద్దాలి గిరిధర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయం పరిధిలో ఎటువంటి ప్రభుత్వ సేవలు అయినా సంబంధిత కార్యదర్శి ద్వారా పొందవచ్చున్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న వారికీ ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చంద్రగిరి కరుణకుమారి, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవల్లో భాగస్వాములవుతాం..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా సేవ కార్యక్రమాలలో తాము కూడా భాగస్వాములవుతామని కోస్టల్ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కొట్లపాటి మురళీ పేర్కొన్నారు. కోస్టల్ కేర్ హాస్పిటల్, స్వర్ణముఖి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పేరలి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన 90మంది పేషెంట్‌లకు బీపీ, షుగర్‌లతో పాటు రక్త పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అలాగే ఈ శిబిరానికి వచ్చి చూయించుకున్న పేషంట్లకు ఓపీ, రక్త పరీక్షలు, మందులు, అడ్మిషన్‌లలో రాయితీ ఉంటుందన్నారు. అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్సులు, సర్జికల్ ప్యాకేజీలు ఉన్నట్లు హాస్పిటల్ ఎండీ మురళీ వెల్లడించారు. ఈ క్యాంప్‌లో క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ సాయికృష్ణ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుధారాణి, స్వర్ణముఖి ఫౌండేషన్ సభ్యులు, కోస్టల్ కేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీవీప్యాట్‌లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఫిరంగిపురం : త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఫిరంగిపురం రేపూడి మార్కెట్ యార్డ్ గౌడాన్‌లో భద్రపరచిన వీవీప్యాట్‌లను మంగళ వారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తనిఖీ చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గౌడాన్‌లకు వేసిన సీళ్ళు తొలగించి తాళాలు తీసి గౌడాన్ లోపల ఉన్న వీవీప్యాట్‌లు ఉంచిన బాక్స్‌లను కలెక్టర్ పరిశీలించి తిరిగి గౌడన్లకు తాళాలు వేసి సీళ్ళు వేయించారు. గౌడాన్‌లో, వెలుపల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. వీవీప్యాట్ గౌడాన్ల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ రామిరెడ్డి, ఫిరంగిపురం తహశీల్ధార్ పద్మనాభుడు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు సిద్దార్థ్, టీడీపీ ప్రతినిధి మండవ చిన నరసింహులు, సీపీఎం ప్రతినిధి సీహెచ్ వెంకటేశ్వర్లు, వైసీపీ ప్రతినిధి కె.చిన్నపరెడ్డి, బీజేపీ ప్రతినిధి ఇ.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగర శివారు ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 13, 15 వార్డుల పరిధిలోని 47వ సచివాలయం నందు 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, కళ్ళి కోటిరెడ్డి బజార్‌లో రూ.20లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ నగర శివారు ప్రాంతాల అభివృద్ధే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, 13వ డివిజన్ కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, 15వ డివిజన్ కార్పొరేటర్ అజయ్ యాదవ్, పార్టీ నాయకులు వాకా శ్రీనివాసరెడ్డి, వార్డు అధ్యక్షులు ముస్తఫా, మురళీ, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అక్టోబర్ 2 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

విశాలాంధ్ర-గుంటూరు : 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో అక్టోబర్ 2 నుంచి 50 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా సంబరాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో 'ఆడుదం ఆంధ్ర' కార్యక్రమంపై ప్రాథమిక సమావేశం కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారితో కలసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 17 ఏళ్ల వయస్సు పైబడిన వారు 'ఆడుదం ఆంధ్ర' క్రీడల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ క్రీడలను గ్రామ, వార్డు, మండలం, జిల్లా, నియోజకవర్గం, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాలలో యువతి, యువకులకు పోటీలు నిర్వహించబడతాయన్నారు. అంతేగాక సాంప్రదాయ క్రీడలైన 3కె రన్, యోగా, టెన్నికాయిట్ క్రీడలను కూడా నిర్వహించబడతాయన్నారు. గ్రామస్థాయిలో ఆడేవారి నుంచే క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామగ్రి అందించాలని స్పష్టం చేశారు. ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించి ప్రోత్సహించాలన్నారు. భవిష్యత్తులో సచివాలయాలకు క్రీడా సామగ్రితో కూడిన కిట్లను ఇచ్చే ఆలోచన చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ జె.మోహన్ రావు, స్టెప్ సీఈఓ ఎస్.పల్లవి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ వేంకటేశ్వరరావు, డీడబ్ల్యూ అండ్ సీడీపీ(ఐసీడీఎస్) పీడీ మనోరంజని, డీఈఓ పి.శైలజ, కాలేజీ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జ్యోష్న కుమారి, టెక్నికల్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ టి.శేఖర్, ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ జుబర్, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రణయ్, నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కిరణ్మయి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ జి.ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మఒడి పథకం దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: అమ్మఒడి పథకం దేశానికే ఆదర్శనీయమని ముఖ్య మంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి సేవలను తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ కొనియాడారు. మండల కేంద్రమైన ఫిరంగిపురం సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో మంగళశారం అమ్మఒడి చెక్ పంపిణీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడిఈడు పిల్లలు బడికి వెళ్లి చదువుకొనేందుకు నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పాఠశాలలను మోడల్‌గా తీర్చి తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థులతో పాటు అన్ని వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్‌ను ముందుకు తీసు కెళ్లేందుకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం స్థానిక సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం హైస్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరింపజేశారు. కార్యక్రమంలో ఎంపిపి షేక్.షహెలానర్గీస్, జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ, వైసీపీ నాయకులు మార్పుల శివరామిరెడ్డి, అంజిరెడ్డి , జేమ్స్, చిన్నప్పరెడ్డి, మరియబాబు,మేడా బాబు, డిప్యూటీ డిఈవో వెంకటేశ్వరావు, మండల ఎంఈవో-1షేక్.మాబు సుభానీ, మంఈవో-2 సిహెచ్.రవికాంత్, విద్యార్థుల తల్లీదండ్రులు, పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర-తెనాలి : బుధవారం పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చింది. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఈ బంద్‌ను నిర్వహిస్తున్నామని ప్రకటించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా టీచర్ల నియామకం చేపట్టాలని డిమాండ్ చేసింది. బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ నాయకులు పిలుపునిచ్చారు.

చోరీ కేసులో ముద్దాయిల అరెస్ట్

విశాలాంధ్ర-మేడికొండూరు: ఇన్నోవా వాహనంను బాడుగకు తీసుకొని అర్ధరాత్రి సమయంలో ప్రయాణికులను ఎక్కించుకొని గమ్య స్థానాలకు చేరేలోపే వారి వద్ద ఉన్న నగదుతో పాటు విలువైన సెల్ ఫోన్లు దొంగిలించి ఎక్కించుకున్న ప్రయాణికులను మార్గమధ్యంలోనే వదిలి వెళ్లే దొంగల ముఠాను మేడికొండూరు సీఐకే వాసు ఆధ్వ ర్యంలో పోలీసు సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. తుళ్లూరు డీఎస్పీ వి పోతురాజు ఇచ్చిన సమాచారం ప్రకారం మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన తాడిగిరి శివయ్య గత నెల 27వ తేదీ వేకువ జామున 3:20 గంటల ప్రాంతంలో కొర్రపాడు వెళ్లేం దుకు గుంటూరు సమీపంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వాహనాల కోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు. ఇంతలో గుంటూరు నుండి సత్తెనపల్లి వైపు వెళుతున్న ఇన్నోవా వాహనంలో ప్రయాణికుల వేషంలో ఉన్న దొంగలు తాము సత్తెనపల్లి వెళ్తన్నామని మార్గమధ్యంలో ఉన్న కొర్రపా డులో దించుతామని నమ్మపలికిన దొంగలు శివయ్యను ఇన్నోవా వాహనంలో ఎక్కించుకున్నారు. అప్పటికే వాహనంలో డ్రైవరుతో సహా ఆరుగురు వ్యక్తులు వాహనంలో ఉండటంతో మిగిలిన వారంతా ప్రయాణికులుగా నమ్మిన శివయ్య వాహనం ఎక్కారు. పేరేచర్ల కూడలి దాటిన తరువాత విగ్నేశ్వర రైస్ మిల్ సమీపంలో ఇన్నోవా వాహనంను రోడ్డు పక్కన ఆపి వాహనంలో ఉన్న ఆరుగురు వ్యక్తులు శివయ్య పై దాడి చేసి తన వద్ద ఉన్న 27 వేల రూపాయల నగదుతో పాటు ఆండ్రాయిడ్ ఫోన్ తీసుకొని శివయ్యను అక్కడే వదిలి దొంగలు కారులో ఉడాయించారు. శివయ్య జరిగిన విషయంపై మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా మేడికొండూరు సిఐ వాసు తమ సిబ్బందితో దర్యాప్తు ముమ్మరం చేశారు. కెమెరాలు ద్వారా దొంగతనానికి ఉపయోగించిన ఇన్నోవా వాహనాన్ని గుర్తించి ముద్దాయిలలో నలుగురిని మేడికొండూరు సిఐ కే వాసు ఆధ్వర్యంలో పోలీసు బృందం మంగళవారం అరెస్టు చేసి కోర్టుకు పంపారు. నిందితుల్లో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఈ నిందితులు గతంలో ఇలాంటి అనేక దొంగతనాల్లో పాల్గొన్నట్టు డీఎస్పీ పోతురాజు వివరించారు. గుంటూరు సమీప ప్రాంత రైతులు తమ పంటలను అమ్ముకొని అర్ధరాత్రి సమయాలలో నగదుతో ఇంటికి వెళ్లే సమయంలో గుర్తుతెలియని వాహనాలు ఎక్కకుండా జాగ్రత్త పడాలని పోతురాజు సూచించారు. ముద్దాయిలను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడికొండూరు పోలీసు సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.

మన్యాన్ని మండించిన అగ్నికణం అల్లూరి

విశాలాంధ్ర-తెనాలి : భారత స్వతంత్రోద్యమంలో భాగంగా తెలుగు గడ్డ మీద సాగిన పోరుకు వేగుచుక్క అల్లూరి సీతారామరాజు అని ఆయన స్ఫూర్తితో మనం భవిష్యత్తులో దేశం కోసం కృషి చేయాలని సాహితీసమితి, హైదరాబాద్ కార్యదర్శి పవన్ శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలి, గాంధీనగర్‌లో బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ హాలులో అభ్యుదయ కళాసమితి, బొల్లిముంత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆయన 125వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. సభకు గుంటూరు జిల్లా ఇప్టా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. పవన్ మాట్లాడుతూ నాటికి నేటికి ఏనాటికి ఆంధ్రుల గుండె గుడుల్లో కొలువైవున్న చరిత్ర పురుషుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. బ్రిటీషు వారి వలస పాలనకు నిరసనగా ఉద్యమాలు నిర్వహించి బ్రిటీష్ సామ్రాజ్య వాదులను గడగడలాడించిన ఉక్కు వీరుడు అల్లూరి అన్నారు. పూర్వం మనదేశంలోని తొలి గిరిజన పోరాటం అటవీ సీమలలో గిరి పుత్రులు జగతులు, కొండకాపులు, కొండరెడ్లు, వాల్మీకులు తదితర తెగల అండతో సాగిన ఉద్యమానికి అల్లూరి నాయకత్వం వహించారని ఆయన స్ఫూర్తితో నేడు యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇస్కఫ్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ అల్లూరి ఉద్యమ జీవితానికి కృష్ణదేవిపేట అతిముఖ్యమైనదిగా ఆయన చరిత్ర చాటుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో సీతారామరాజు సంచరిస్తూ అచట ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దారని చెప్పారు. మన్యపు వాసుల కడగండ్లను నిరోధించేందుకు నడుం బిగించి ప్రజల్లో మార్పు తెచ్చిన త్యాగశీలి అల్లూరి అన్నారు. బ్రిటీషు వారు సీతారామరాజును ఎదుర్కొనేందుకు ఎన్నో విషపూరిత పన్నాగాలు పన్ని ఆయన్ని కాల్చివేశారన్నారు. మన్య విప్లవం భారతస్వాతంత్ర్య సంగ్రామంలో ఒక ఉజ్వల భాగంగా చెప్పారు. అది అల్లూరి జీవితానికిచ్చే అమూల్య సందేశంగా పేర్కొన్నారు. అదే అలూరి సీతారామరాజుకి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సభా ప్రారంభంలో సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి : తెనాలి సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సీతారామరాజు జయంతి నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ సీతారామరాజు త్యాగాలను పోరాటాలను వివరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి రాజేష్, రవితేజ, శేఖర్, వేణు, అశోక్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు గద్దె కోటయ్య

విశాలాంధ్ర-తెనాలి : పేదల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన కమ్యూనిస్టు యోధుడు, కొలకలూరు మేజర్ పంచాయతీ ప్రథమ అధ్యక్షుడు గద్దె కోటయ్య ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలి మండలం, కొలకలూరు గ్రామంలో మంగళవారం గద్దె కోటయ్య 85వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ఆయన కమ్యూనిస్టుగా పరిసర గ్రామాల్లో, తాలూకాలో పేదప్రజల కోసం నిరంతరం కృషి చేశారని చెప్పారు. గ్రామ ప్రజలు నేటికి ఆయన గురించి కొనియాడుతున్నారన్నారు. సభకు తెనాలి ప్రజానాట్యమండలి అధ్యక్షులు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కోటయ్య పార్టీ తరుపున ప్రజలకు అవసరమైన ఏ సమస్య వచ్చినా నిరంతరం పరిష్కార మార్గం చూపేవారని చెప్పారు. జిల్లా ఇప్టా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఆయన కాంస్య విగ్రహ ఆవిష్కరణను విజయవాడ ప్రథమ మేయరు, కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రనాయకులు, విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఛైర్మన్ కే.శే. సి.వెంకటేశ్వరరావు ఆవిష్కరించడం గద్దె కోటయ్య సేవలకు నిదర్శనం అన్నారు. గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి నీలాంబ్రం సభకు స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గాయకులు రామారావు, నీలాంబ్రం, వీణా, నాగేశ్వరరావు గేయాలను ఆలపించారు.

టీడీపీతోనే మహిళలకు రక్షణ : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మహిళలకు రక్షణ, గౌరవం, గుర్తింపు ఒక్క టీడీపీతోనే సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) అన్నారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్న వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శిం చారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో మహిళలకు మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు జరిగే మేలు గురించి వివరించాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకులు కనకాచారి మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన పథకాలు మహిళలకు ఎంతో మేలు చేకూర్చేవి అని, మనం వాటిని విస్తృతంగా ప్రచారం చేసి రాబోయే ఎన్నికలలో టీడీపీ గెలుపునకు కృషి చేయాలనీ కోరారు. సమావేశంలో దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, ఘంటా మౌళిక, లామ్ నవమి, శోభారాణి, శివజ్యోతి, ప్రమీల, మీనాక్షి, దొంత సుశీల, లంక మాధవి, కరీమున్నీసా, విజయలక్ష్మి, బుజ్జి, రమాదేవి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి ఓ మహోజ్వల శక్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని గుంటూరు జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ బత్తుల దేవానంద్ కొనియాడారు. అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా స్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం మీటింగ్ హాల్‌లో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బత్తుల దేవానంద్ మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కోసం తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి ఆయన కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కె.ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ బ్రిటీష్ వారికి సింహ స్వప్నమైన ధీరుడు అల్లూరి అని, భరత మాత ముద్దు బిడ్డ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వై.బ్రహ్మయ్య, పి.కోటేశ్వరి, జి.కళ్యాణి, జి.అచ్చమ్మ, పాఠకులు ఉన్నారు.

బీసీ రాయ్ సేవలతో స్ఫూర్తి పొందాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆ కళాశాల పాలకమండలి చైర్మన్ జూపూగి రంగరాజు అధ్యక్షతన గుంటూరు పట్టణంలోని సీనియర్ వైద్యులు డాక్టర్ ఎం.రాధాకృష్ణమూర్తి (కళాశాల గౌరవ చైర్మన్), ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ యశస్వి రమణలను మంగళవారం ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ రాయ్ ప్రముఖ డాక్టర్‌గానే కాకుండా వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సమాజ సేవలను నేటి విద్యార్థులు తెలుసుకుని స్ఫూర్తి పొందాలన్నారు. అలాగే అవయవ దానం, వాటి ఉపయోగాలను కూడా విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా కళాశాల అడిషనల్ సెక్రటరీ మాజేటి వీఎస్ఆర్ ప్రసాద్ సీపీ నిపుణుల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతరామయ్య, హెచ్ఓడీ హేమకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో అపరిశుభ్ర వాతావరణం

విశాలాంధ్ర-మంగళగిరి : నగర పరిధిలోని వడ్లపూడి సెంటర్ గణపతి నగర్ సంక్షేమ హాస్టల్‌లో వసతుల గురించి సర్వే నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ మంగళగిరి నియోజకవర్గ నాయకులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మంగళవారం మంగళగిరి వడ్లపూడి సెంటర్లో గణపతి నగర్ హాస్టల్లో హాస్టల్ వార్డెన్లను వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను కూడా హాస్టల్‌లో సరైన సౌకర్యాలు ఉన్నాయా లేవా అని అడిగి సర్వే నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న రూములు, వాటర్ ఫెసిలిటీ, బాత్‌రూమ్ డోర్స్ అన్ని అసంపూర్తిగా ఆసౌకర్యంగా ఉన్నాయని, వసతులు కల్పించకుండా విద్యార్థులు రోగాల బారిన పడితే బాధ్యులు ఎవరని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గోపి, కోకన్వీనర్ అభి వార్డెన్‌ను నిలదీశారు. గణపతి నగర్ హాస్టల్లో కూడా తనిఖీలు నిర్వహించగా వాటర్ సదుపాయం సీలింగ్ పెచ్చులు వాటర్‌కు తడిసి పెచ్చులూడి పడిపోతున్నాయని కిటికీ తలుపులు కూడా సరిగ్గా లేకుండా ఉన్నాయని, రెండు సంక్షేమ హాస్టల్స్‌లో సరైన సౌకర్యాలు కూడా లేవని భోజనం కూడా సరిగ్గా ఉండటం లేదని విద్యార్థులు తెలియజేశారు. నీటి సదుపాయాలు సరిగ్గా లేదు తలుపులు అపరిశుభ్ర వాతావరణంలో ఉన్నాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు మండిపడ్డారు.

విప్లవ యోధుడు అల్లూరి

విశాలాంధ్ర-పొన్నూరు : బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి మంగళవారం పొన్నూరు సీపీఐ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జరిగింది. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి బ్రిటీష్ వారిని గడ గడ లాడించిన పోరాట యోధుడన్నారు. ఆయన త్యాగ ఫలితమే నేడు మనమందరం స్వేచ్ఛ స్వాతంత్రాలతో ఉన్నామన్నారు. కార్యక్రమములో రాజు, సలీం, బాబు, అచ్చయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

'ప్రగతిపథంలో వినుకొండ' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నియోజక వర్గంలో చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రగతి పథంలో మన వినుకొండ అనే పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణ మున్సిపల్ చైర్మన్ డా. దస్తగిరి షకీలా, వైస్ చైర్మన్లు మరియు కౌన్సిలర్స్ మరియు పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఎం రంగాకు ఘననివాళి

విశాలాంధ్ర-వినుకొండ: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 76వ జయంతి సందర్భంగా మంగళవారం వినుకొండ నియోజకవర్గ జనసేన నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక మార్కాపురం రోడ్‌లోని రంగా సెంటర్ నందు గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాల వేసి, రంగా పేద ప్రజల తరపున పోరాడిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. రంగా భౌతికంగా మన మధ్య లేకపోయిన, మన హృదయాల్లో పదిలంగా ఉంటారని, భవిష్యత్‌లో కూడా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోని, జనసేన పార్టీ ప్రజా పక్షాన పోరాడుతుందని తెలియజేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఆనంద్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల, స్థానిక నాయకులు ఉన్నారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని లింగారావుపాలెం గ్రామానికి చెందిన కర్నెపాటి రాయప్ప మృతి సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా మంగళవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో యడ్లపాడు మండలం టీడీపీ అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, మురుకుట్ల బుజ్జి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీహరి, కృష్ణారావు, తోకల సాంబయ్య పాల్గొన్నారు.

భాష్యం ప్రవీణ్ క్రికెట్ కిట్ల వితరణ

విశాలాంధ్ర-యడ్లపాడు : బోయపాలెంలో తెలుగుదేశం యువనేత భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో చిలకలూరిపేట వారి నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ కిట్లు, వాలీ బాల్ కిట్‌లు అందజేశారు. బోయపాలెంకు చెందిన ప్లేయర్స్ నవీన్ కుమార్, శ్రీకాంత్, సాయి కుమార్, పవన్ కళ్యాణ్, సాయి తేజ, ఫణికుమార్, హేమంత్, మనోజ్, హర్ష వర్ధన్, భార్గవ్, శంకర్, అనిల్ కుమార్, అఖిల్ కుమార్, సాయికుమార్, చైతన్య, సాయి, రమేష్, మోహన్ సాయి, రామ సాయి, మహేష్, చరణ్, అశోక్, రాకేష్, వై.నవీన్ తదితరులు కిట్లను అందుకున్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ కుర్రా రత్తయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాను శ్రీనివాసరావు, నియోజకవర్గ రైతు కార్యదర్శి సామినేని రంగారావు, యడ్లపాడు మండలం తెలుగు యువత అధ్యక్షులు ఇడుపులపాటి సురేష్, ఐ టీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుర్రా వేణు, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు కొమ్మినేని వాసు, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మాదాల క్రిష్ణ, నాయకులు దంటు వందనం, గల్లా శేషయ్య, గల్లా లక్ష్మీనారాయణ, కామినేని హరిప్రసాద్, చిన్న బ్రహ్మయ్య, జాని, మహమ్మద్, బుడే పాల్గొన్నారు.

జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా మండలంలోని పసుమర్రు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నందిపాటి సురేష్, షేక్ కమర్జహకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. పట్టణంలోని 18వ వార్డు శారదా హైస్కూల్ రోడ్‌లో నివాసముంటున్న షేక్ రిహాన పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గద్దె హరిబాబు, కుప్పాల తిరుపతయ్య, యేసు రత్నం, సాంబయ్య, టెంట్ హౌస్ మీరావలి, పట్నం కరిముల్ల, జమ్మలమడక ఆదిబాబు పాల్గొన్నారు.

పాఠశాలను ఎంఈఓ తనిఖీ

విశాలాంధ్ర-నాదెండ్ల: ఎంఈవో-2 ఈమని కృష్ణారెడ్డి మంగళవారం నాదెండ్ల మండలం గణపవరంలోని కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టినటువంటి రాగిజావ కార్యక్రమం అమలు చేస్తున్న విధానం పర్యవేక్షించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జీవీకే కిట్ అందరికీ వచ్చింది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బూట్లు నాణ్యతను పరిశీలించారు. పాఠశాల రికార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాగిజావ కౌంటర్లు పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బయోమెట్రిక్ 83శాతం పూర్తి చేశామని అని ఉపాధ్యాయులు చెప్పారు. 100శాతం పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాల రికార్డులు, భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.

లంచం తీసుకొంటూ చిక్కిన అధికారి

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: రైతు నుండి లంచం తీసుకుం టున్న విద్యుత్ శాఖ అధికారిని ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్న సంఘటన విను కొండ మండల పరిధిలో మంగళవారం జరిగింది. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మూర్తి కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వినుకొండ మండలం పరిధిలోని అందుగల కొత్తపాలెం గ్రామానికి చెందిన రైతు ఏ కోటేశ్వరరావు తన పొలానికి నీరు పెట్టేందుకోసం విద్యుత్తు కనెక్షన్, ట్రాన్స్ఫార్మర్ కావాలని విద్యుత్ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు . కాగ సబ్ ఇంజనీర్ బాణావతు రామాంజనేయులు నాయక్ తనకు రూ.80 వేలు లంచంగా ఇస్తేనే విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని షరతు విధించి, అందులో ముందుగా రూ.60 వేలు ఇచ్చి పని పూర్తయిన తర్వాత మిగిలిన రూ.20వేలు ఇవ్వాలని చెప్పడంతో విధిలేక రైతు కోటేశ్వరరావు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం వినుకొండ మండల పరిధిలోని చీకటిగల పాలెం గ్రామంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ముందుగా అనుకున్న ప్రకారం రైతు నుంచి సబ్ ఇంజనీర్ లంచం తీసుకుంటుండగా కాపుగాసి పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు అడిషనల్ ఎస్పీ వెల్లడించారు. ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ మరో డీఎస్పీ సత్యానందం ఇన్స్పెక్టర్లు రవిబాబు, నాగరాజు, లక్ష్మారెడ్డి, మన్మధరావు, అంజిబాబు, సురేష్ సబ్ ఇన్స్పెక్టర్ మూర్తి పాల్గొన్నారు.

యువతకు అల్లూరి స్ఫూర్తిదాయకం: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక మహోజ్వల శక్తి, స్వాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సాధించాలని పోరాడుతూ, తన ప్రాణాలను సైతం అర్పించిన విప్లవ సింహం, తెల్ల దొరల గుండెల్లో దడ పుట్టించిన అవిశ్రాంత యోధుడు భారతజాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు అని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కొనియాడారు. ఆయన 125వ జయంతి సందర్భంగా మంగళవారం వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో సీపీఐ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారుతీ మాట్లాడుతూ అల్లూరి తన 25 ఏళ్ల ప్రాయంలోనే అడవులలో కొండ జాతి, గిరిజనులను తెల్లదొరలు పెట్టిన చిత్రహింసలు చూడలేక వారిపై యుద్ధం ప్రకటించారన్నారు. అందరినీ కూడగట్టి వారికి యుద్ధ తంత్రం నేర్పి విల్లంబులు ఒడిసెలలు ఇలా వివిధ రకాల ఆయుధాలను తయారు చేయించి, తుపాకులు సేకరించుటకు తెల్ల దొరలకు సమయం చెప్పి మరి చింతపల్లి, కృష్ణదేవపేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం పోలీస్ స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు సేకరించి తెల్ల దొరలపై యుద్ధానికి సమర శంఖం పూరించారని అన్నారు. చివరికి 1924 మే నెల 7వ తేదీన ఒక నదిలో స్నానం చేస్తుండగా తెల్ల సైన్యానికి చిక్కి రూథర్ఫర్డ్ కాల్చివేశారని అన్నారు. అప్పటికి ఆయన వయస్సు 27ఏళ్లన్నారు. భారతజాతి గర్వించదగ్గ బిడ్డని, జాతీయ భావం పెంపొందించుకోవాలని, ఆయన ఆశయాలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ మాజీ కార్యదర్శి పఠాన్ లాల్ ఖాన్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్, ఈపూరు మండల కార్యదర్శి ఉట్ల రామారావు, బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, నూజెండ్ల మండల కార్యదర్శి ఎ. పవన్ కుమార్, సీనియర్ నాయకులు షేక్ కిషోర్, కె.మల్లికార్జున తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడును డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ శివశంకర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలీసు, ఎస్ఈబీ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకున్న చర్యలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎస్ఈబీ శాఖ అధికారులు మాట్లాడుతూ పోలీసులతో కలిసి పల్నాడు జిల్లాలో ఇప్పటివరకు 73 కేసులు పెట్టి 209 మంది ముద్దాయిలను అరెస్టు చేసి మొత్తం 693 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి మొక్కలను పెంచుతున్న వారిపై 3 కేసులు నమోదు చేసి 36 గంజాయి మొక్కలను ధ్వంసం చేశామన్నారు. పట్టుబడిన ముద్దాయిలలో మొత్తం 31 మంది ముద్దాయిలు ఒరిస్సా, తెలంగాణ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన వారున్నారన్నారు. జిల్లాలోని అన్ని టెక్నికల్ కాలేజీలు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీలలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలితాల గురించి తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జూన్ 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీలు హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ఫలితాల గురించి తెలియజేసి పల్నాడు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారన్నారు. పదే పదే నాటు సారా, అక్రమ మద్యం కేసులకు పాల్పడిన ముద్దాయిలపై పోలీసు, ఎస్ఈబీ అధికారులు కలిసి 17 మంది ముద్దాయిలపై పీడీ యాక్ట్ నమోదు చేసి రాజమండ్రి జైలుకు తరలించారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు అయిన డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ డ్రగ్స్‌కు బానిసలైన వ్యక్తులకు ఆరోగ్యపరమైన చికిత్స అందిస్తూ, కౌన్సిలింగ్ ద్వారా సూచనలు ఇస్తూ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. గంజాయి, కొకైన్, పొగాకు, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాల అలవాటు నిర్మూలించడం, ఇంటర్నెట్, గేమింగ్ అడిక్షన్, మొబైల్ ఫోనుని ఎక్కువ వాడటం, ఆన్‌లైన్ బెట్టింగ్, ఇతర చెడు వ్యసనాలు మానిపించడం వంటి కార్యక్రమాలను జిల్లా అధికారులు కలిసి సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్ఈ.బీ ఈఎస్‌వీ చంద్రశేఖర రెడ్డి, జేకే చంద్రశేఖర్, షేక్ షానవాజ్, ఎస్సీ సెల్ డీసీపీ ఎస్.సతీష్ కుమార్, కె.హనుమ నాయక్, షేక్ ఉమర్ వలి, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ సతీష్, డీసీహెచ్ఎస్ హెచ్ఎస్ డాక్టర్ రంగారావు, డీఈవో శామ్యూల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని అరుణ పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి సహరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధికి జిల్లాలో ఉన్న వ్యాపారవేత్తల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం సాయంత్రం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో భారీ పరిశ్రమల యాజమాన్యాలు తమ వంతు బాధ్యతగా సహకారం అందించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై ప్రభుత్వ సహ కారం ఉంటుందని అన్నారు. పల్నాడు జిల్లా అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా సాకా రం అందించేందుకు జిల్లా అధికారులు తోడ్పాటును అందిస్తారని తెలియజేశారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పి. వెంకటేశ్వరరావు, సిపిఓ ముక్తేశ్వ రరావు, జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ అధికారిణి ధనలక్ష్మి, మైన్స్ అండ్ జియాలజీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారి, పరిశ్రమల తనిఖీ అధికారి, భూగర్భ జలాల శాఖ అధికారి, జిల్లా స్పిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులు, సిమెంట్ కంపెనీల ప్రతినిధులు, గ్రానైట్ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై ఇప్పటివరకు 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం వలన సామాన్య పేద మధ్యతరగతి ప్రజలపై రూ.57 వేల కోట్ల పెనుబారం పడిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వైసీపీ ప్రభుత్వం మోపిందని విమర్శించారు. విద్యుత్ రంగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాల కాలంలో మిగులు విద్యుత్ చూపించారని పేర్కొన్నారు. జగన్ కుటుంబ బినామీ కంపెనీలకు ప్రయోజనం చేకూరేలా వ్యవహరిస్తూ.. విద్యుత్ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని, జగన్ అవినీతి దాహం వల్లే విద్యుత్ ఛార్జీల భారం పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ను నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు.

అల్లూరికి ఘననివాళి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని బలుసుపాడు, 75 త్యాళ్ళూరులో జిల్లా ఉన్నత పాఠశాలలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఘనంగా జరిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు హైస్కూల్ పీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు చిరుమామిళ్ల సాంబశివరావు, హనుమంత రాజు, షేక్ షఫీ, వెంకట్రామరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొణిజేటి రోశయ్య జయంతి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కొణిజేటి రోశయ్య 90వ జయంతి కార్యక్రమం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట హరినారాయణ మాట్లాడుతూ రోశయ్య ఆర్యవైశ్యులకు రాష్ట్రానికి చేసిన సేవలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, గురజాల నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు చేగు రమేష్, వందనపు కోటి, నీరుమళ్ళ శ్రీను, కొత్త మల్లికార్జునరావు, వల్లంబొట్ల నాగేశ్వరరావు, గోపవరపు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, కొత్త ఆంజనేయులు, జోగిపర్తి గంగాధరరావు, వందనపు రవి, నాళం మల్లి, తాళ్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వీఎం రంగా జయంతి

విశాలాంధ్ర-అమరావతి : అమరావతి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలశెట్టి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా జయంతి నిర్వహించారు. పేదవాళ్ళకి దుప్పట్లు పంచి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భౌరిశెట్టి హనుమంతరావు, జిల్లా బీసీ నాయకులు ఆలా లక్ష్మీనారాయణ యాదవ్, నరసరావుపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి నందూరి అరుణ్ కుమార్, పోలిశెట్టి సాయి, రామిశెట్టి నాగేశ్వరరావు, పలుకూరి రోషి బాబు, పి.శ్రీనివాసరావు, మానూరి రమేష్, మల్లాది సర్పంచ్ వెంప వాసు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 59 అర్బన్ లోకల్ బాడీస్ మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీ హై స్కూల్, ప్రైమరీ స్కూల్స్ లో పనిచేస్తున్న 14000 మంది మున్సిపల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం చిలకలూరిపేట పట్టణంలో ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ శాఖ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. గత మూడేళ్లుగా పదోన్నతులు ఇవ్వలేదని చెప్పారు. యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ విడుదలలో జాప్యాన్ని నివారించాలని కోరారు. అర్బన్ మండల విద్యా శాఖాధికారి పోస్టులు మున్సిపాలిటీ/కార్పొరేషన్ హైస్కూల్స్ లో పనిచేస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. జూనియర్ లెక్చరర్స్ పదోన్నతులు ఇవాలన్నారు. మునిసిపల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో విలీనం అయినందున సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చెయ్యాల్సిన అంశాలు, పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇంక్రిమెంట్ అరీర్స్, తదితరాలు పూర్తి చేయాలని కోరారు. మునిసిపల్ ఉపాధ్యాయులు, మున్సిపల్ పాఠశాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం తగదని అన్నారు. మున్సిపాలిటీ నుండి వేరొక మున్సిపాలిటీకి కూడా ఖాళీల ఆధారంగా రిక్వెస్ట్ బదిలీలు నిర్వహించాలన్నారు. ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య , పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జమీర్ బాషా, ఐ.అంకమ్మారావు. పి.సాగర్ బాబు. ఏడుకొండలు. యన్.కాలేషా, షేక్ ఫరిసా, యం.రామాంజనేయులు, హనుమంతు నాయక్, సోమ్లా నాయక్., అట్లూరి శ్రీనివాసరావు, వి.జయప్రకాష్, కే.ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రతి సమస్య పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామ స్థాయిలో ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు 1, 2 సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలను ఇంటి ముందుకే అందిస్తోందన్న ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హత ఉండి ఎవరైన సంక్షేమ పథకాలు అందకపోతే అందజేయటం కోసం జగనన్న సురక్ష అనే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. అందులో భాగంగా 11 రకాల సర్టిఫికెట్లను అధికారులు ఉచితంగా అందజేస్తారని చెప్పారు. ఇంకా పరిష్కృతం కాని సమస్యలు ఏవైనా ఉంటే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఎంపీటీసీ లింగా శ్రీనివాసరావు, ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, తహశీల్దార్ షేక్ జాన్, ఏఓ రామినేని రామారావు, ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, ఎలక్ట్రికల్ ఏఈ గాంధీ బాబు, హౌసింగ్ ఏఈ, ఏపీఓ పద్మజ, డీటీ వేముల వెంకట నాగరాజు, ఈఓపీఆర్డి సుగుణ, ఏఈఓ పూరేటి అశోక తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జయంతి

విశాలాంధ్ర-దుర్గి : బ్రిటీష్ వారిని గడగడ లాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు సేవలను యువత కొనసాగించాలని పంచాయతీ కార్యదర్శి కిష్ట సచివాలయ సిబ్బందికీ సూచించారు. మండల కేంద్రమైన దుర్గి 1, 2 సచివా లయాలలో మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపాటి మాణిక్యం సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం-2 సెక్రటరీ ఎన్.సైదులు, పద్మావతి, వేల్ఫేర్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు వాసు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, కోటి గురుప్రసాద్, హార్టికల్చర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు నాయక్, జర్నలిస్ట్ కోట యోహాను తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు : నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశానుసారం అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహన రంగాకి నివాళులర్పించారు. ముందుగా కొత్తపల్లి సర్పంచ్ కూకట్లపల్లి అయ్యప్ప రాజు, మలిశెట్టి నాగేశ్వరరావు అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహన్ రంగాకి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం వహించారు.

మంచినీటి చెరువుకు రక్షణ కరువాయే..!

విశాలాంధ్ర-బెల్లంకొండ: మండల కేంద్రంలో రక్షిత మంచినీటి పథకం ద్వారా వస్తున్న త్రాగునీరు కొన్ని నెలలుగా దుర్వాసనతో కూడిన నీరు పబ్లిక్ కుళాయిల ద్వారా వస్తుందని నాగిరెడ్డిపాలెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి పథకం నిర్వహణ చేపడుతున్నప్పటికీ నాణ్యమైన తాగునీరు రాకపోవడంతో మినరల్ వాటర్ ప్లాంట్లను ఆశ్రయించి కొనుగోలు చేయాల్సి వస్తుందని తద్వారా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. దీనికి ప్రధాన కారణం తాగునీటి చెరువులో నీటిమట్టం తగ్గటంతో పాటు సుమారు ఐదు నెలలుగా రాత్రి సమయాల్లో మంచినీటి చెరువులో నాగిరెడ్డిపాలెం, నందిరాజుపాలెం చెరువు పక్కనే ఉన్న మరో రెండు గ్రామాల వారు రాత్రి వేళల్లో చేపల వేట సాగిస్తున్నారని మంచినీటి చెరువు నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెంతనే ఉండటంతో చేపల కోసం వచ్చిన వారు తాగి రాత్రి సమయాల్లో గొడవలు పడటం ఆ గొడవలు గ్రామంలో దాక విని పించడంతో చర్చనీయాంశంగా మారింది. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం వారిపై దృష్టి సారించిన దాఖలాలు లేకపోవడంతో అధికారులు, అధికారుల తెర వెనుక ఉన్న సూత్రధారులకు తెలిసే జరుగుతుందని, ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న వారు ఎవరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రక్షిత మంచినీటి పథకం నుంచి వస్తున్న నీటికి బ్లీచింగ్ కలిపిన దాఖలాలు కూడా ఉండటం లేదని రక్షక నీరా, భక్షక నీరా అన్న చందంగా రక్షిత మంచినీటి పథకాన్ని నిర్వహిస్తున్నారని అధికారులు, కాంట్రాక్టర్లు లాభార్జనే ధ్యేయంగా వారి ఇష్టారాజ్యంగా పథకాన్ని నిర్వహించడంతో దాహార్తిని తీర్చుకునేందుకు కూడా తాగునీరు కరువైందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. పథకంలో అధికారులు, వాచ్మెన్లు, సిబ్బంది పనిచేస్తున్నారా అనేది ప్రజల్లో ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఇప్పటికైనా నాణ్యమైన తాగునీటిన అందించాలని ప్రజలు కోరుతున్నారు.

మన్యం వీరుడికి ఘననివాళి

విశాలాంధ్ర-నరసరావుపేట : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దుర్గాబాయి, అధికారులు పాల్గొని అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సామ్రాజ్యంలో స్వాతంత్రం కోసం పేద ప్రజల కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకొని స్మరించుకున్నారు. నరసరావుపేట లింగంగుంట్ల అగ్రహారం పరిధిలో శంకర భారతి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. అధికారులు, రోటరీ క్లబ్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అజాతశత్రువు కొణిజేటి రోశయ్య

విశాలాంధ్ర-నరసరావుపేట : మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య అజాతశత్రువు అని, రాజకీయాలలో అపరచాణుక్యుడు అని, ఆయన ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా పట్టణంలోని శివుని బొమ్మ సెంటర్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు కుటుంబాలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు స్కూల్ కిట్స్, మహిళలు, వృద్ధులకు దుప్పట్లు, చీరలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్‌కుమార్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఊరా భాస్కరరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరి కిషోర్‌బాబు, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి డి.రామకృష్ణ, ఎంపీ ఆంజనేయులు, పెనుగొండ వెంకటేశ్వరరావు, కొత్త సాంబశివరావు, జీవీ సూర్యనారాయణ, ద్వారకా వాసు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వీఎం రంగా

విశాలాంధ్ర-నరసరావుపేట : స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేదల పాలిటి పెన్నిధి అని, పోరాట యోధుడని, ఆయన సేవలు ప్రజలు ఎన్నటికి మర్చిపోరని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వంగవీటి మోహన రంగా 76వ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన మహానేత వంగవీటి మోహన రంగా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, రంగా అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పాటు

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందు కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు. కలెక్టర్ శివశంకర్ లోతేటిని ఛైర్మన్ దేవానంద్, కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మి మంగళవారం కలిసి జిల్లాలో ఉన్న గ్రంథాలయాల అభివృద్ధిపై చర్చించారు. గ్రంథాలయాల నిర్మాణానికి స్థలసేకరణ, సెస్ బకాయిలు, పుస్తక పంపిణీ కేంద్రాల విస్తరణపై కలెక్టర్‌తో చర్చించినట్లు దేవానంద్ తెలిపారు. పిడుగురాళ్ళ, వినుకొండ పట్టణాలలో గ్రంథాలయాల స్థలసేకరణపై కలెక్టర్ సంబంధిత తహశీల్దార్‌లతో ఫోన్‌లో మాట్లాడారన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు దేవానంద్ తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జూనియర్ సహాయకులు వై.బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఆశా కార్యకర్తలు సమయపాలన పాటించాలని జిల్లా అధికారి శోభారాణి అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శోభారాణి పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు సర్వే నిర్వహించి ఆ గ్రామాల్లో సర్వే నిర్వహించేటప్పుడు అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించి వారికి సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడే విధంగా అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా ఉండాలని అలా లేని పక్షంలో ఎంతటి వారినైనా సస్పెండ్ చేస్తామని సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ రెడ్డి డాక్టర్ ప్రియాంక, దిలీప్ కుమార్, విజయ్ కుమార్, శ్రీనివాసరావు, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-రాజుపాలెం : సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ వెంకట సుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనుపాలెం గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నళిని, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డబుల్ లైన్ రోడ్డు పనుల పరిశీలన

విశాలాంధ్ర-అమరావతి : ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన అమరావతి బెల్లంకొండ డబుల్ లైన్ రోడ్డు పనులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులతో పరిశీలించారు. ధరణికోట ముత్తయ్యపాలెం గ్రామాల మధ్యలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి త్వరగా, నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి రంగా

విశాలాంధ్ర-అచ్చంపేట : పేద, బడుగు వర్గాల పక్షపాతి వంగవీటి మోహన రంగా అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా 76వ జయంతిని పురస్కరించుకొని అచ్చంపేట మండలం ఓర్వకల్లులో రంగా విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర-పర్చూరు: గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడగించి నిధులు మంజూరు చేయాలని గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన దీక్ష 7వ రోజుకు చేరింది. మంగళవారం కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, రాజ్యసభ మాజీ సభ్యులు యలమంచిలి శివాజీ దీక్షకు సంఘీభావం తెలిపి రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌తో మాట్లాడారు. వీరితోపాటు పర్చూరు రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి రైతులకు సాగు, తాగు నీరు అందించాలని వారు కోరారు. సంఘీభావం తెలిపిన పర్చూరు రైతులు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోటా హరిప్రసాద్, ఒగ్గిశెట్టి నరసింహం, తులసి బిక్షాలు, తులసి అప్పారావు, ఆకుల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, ఒగ్గిశెట్టి ప్రసాద్ ఉన్నారు.

కొణిజేటి రోశయ్య జయంతి

విశాలాంధ్ర-పర్చూరు: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 90వ జయంతి వేడుకలు స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పోలిశెట్టి గురుబాబు, కొత్తూరి వెంకటేశ్వరరావు, మామిడిపాక హరిప్రసాద్, శ్రీరాం వెంకటసుబ్బారావు, కొత్తూరి వీరాంజనేయులు, కోటా శ్రీనివాసరావు, బాపనపల్లి భాస్కరరావు, మామిడిపాక కిరణ్‌కుమార్ ఉన్నారు.

కొణిజేటి జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర-పర్చూరు: బాపట్ల జిల్లాను మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఆర్యవైశ్యం సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పర్చూరు తహశీల్దార్ కె.సంధ్యశ్రీకి వినతిపత్రం అందించారు. వాసవీదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీరాం వెంకటసుబ్బారావు, రొటేరియన్ కోటా శ్రీనివాసరావు, బాపనపల్లి భాస్కరరావు, మామిడిపాక కిరణ్‌కుమార్, షేక్ గౌస్, కొత్తూరి వీరాంజనేయులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం జగనన్న అర్హత ఉండి సంక్షేమ ఫలాలు అందని వారికి మేలు చేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మనంపాడు, దేనువుకొండ గ్రామాలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అర్హులై ఉండి పథకాలు అందనివారికి కూడా అందజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గృహ సారథులు గృహ సందర్శన చేసి వారి సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-అద్దంకి; రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక శ్రీవాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సోమవారం రాత్రి జరిగింది. ముఖ్య అతిధిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి హాజరై నూతన కమిటి అధ్యక్షులుగా ఎన్నికైన చిన్ని మురళీకృష్ణ, కార్యదర్శిగా చప్పిడి వీరయ్య, కోశాధికారిగా కొల్లా భువనేశ్వరిలతో ప్రమాణ స్వీకారం చేయించారు

మన్యం వీరుడుకి ఘన నివాళి

విశాలాంధ్ర - రేపల్లె : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం చిరస్మరణీయం అని తహసీల్దార్ మల్లిఖార్జున రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రోద్యమ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తిలా బ్రిటీష్ వారితో పోరాటం చేశారని చెప్పారు. 27వ ఏటనే పరిమితి వనరులతో బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొట్టిన వీరుడని కొనియాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవ జ్యోతి అల్లూరి అని కొనియాడారు. పట్టణంలో వైసీపీ, టీడీపీ మరియు జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు అల్లూరి, వంగవీటి రంగా చిత్రపటాలకు నివాళులర్పించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - రేపల్లె : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షులు, డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలిపారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో పిచ్చి మొక్కలను ఎన్‌సిసి విద్యార్థులతో తొలగించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక నిర్మాణాత్మక కార్యక్రమాలలో భాగంగా స్థానిక ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి యూనిట్ విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. వారు ప్రస్తుత సమాజంలో రోల్ మోడల్‌గా ఉన్నారని, సమాజాన్ని, మనమే కాపాడుకోవాలని, యువత చెడ్డదారులు, ఆలోచనలు వదిలి తమ పరిసరాల పరిరక్షణ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కేర్ టేకర్ ఎం.నిరంజన్ విద్యార్థులు పాల్గొన్నారు

పేరలిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి పంచాయితీ మల్లెలవారిపాలెంలో మంగళవారం వీరస్వామి ఫౌండేషన్ చైర్మన్ గొర్రెముచ్చు వందనం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రోగాలతో బాధపడుతున్న 60 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్భంగా వందనం మాట్లాడుతూ మా నాన్న వీరాస్వామి జ్ఞాపకార్థం వి.ఎస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేదలకు అనాధలకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయ తెలిపారు..

విప్లవాగ్ని రగిలించిన అల్లూరి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : బ్రిటీషు వారి పాలనకు వ్యతిరేకంగా గిరిజనుల్లో విప్లవాగ్ని రగిలించిన చిరస్మరణీయుడు అయిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తహశీల్దార్ ప్రభాకరరావు అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిన్న వయసులోనే అసువులు బాసినప్పటికీ ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని ఉన్నారన్నారు. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెలరేగుతున్న మట్టి మాఫియా

- చెరువులను తవ్వేస్తున్న వైనం
- రూ.లక్షల్లో వ్యాపారం..
- పట్టించుకోని యంత్రాంగం

జేసీబీతో అక్రమంగా చెరువు మట్టిని తవ్వుతున్న వ్యాపారులు

విశాలాంధ్ర - రేపల్లె : అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో మట్టి మాఫియా చెలరేగిపోతోంది. మట్టిని యథేచ్ఛగా తవ్వటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. నగరం, నిజాంపట్నం మండలాల్లో ప్రభుత్వ భూములు చెరువులు, కాలువలు పంట పొలాలు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు తవ్వేస్తున్నారు. వాహన చోదకులు రోడ్డు పైన పడిపోతున్న మట్టి వలన ప్రమాదాలకు గురౌతున్నారని సమీప ప్రాంతాల్లో ఉన్న రైతులు ఫిర్యాదులు చేస్తే మొక్కుబడిగా ఒకటి రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు. పగలు రాత్రి లేకుండా అక్రమ మట్టి వ్యాపారం యథేచ్ఛగా చేస్తున్నారు. నిజాంపట్నం మండలం పల్లపట్ల పంచాయతీ శివారు శింకపాలెం, శింకాల చెరువును తవ్వేస్తున్నారు. శింకపాలెం నుండి అల్లపర్రు మీదుగా లింగినేని వారి పాలెం వైపు వెళ్లే రహదారిలో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పంచాయతీ చెరువును ఎటువంటి అనుమతులు లేకుండా ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు తవ్వేస్తున్నారు. వేసవికాలంలో పశువులకు తాగునీరు అందించేందుకు ఈ చెరువులను ఏర్పాటు చేశారు. దీంతో రానున్న వర్షాకాలంలో పశువులు, మనుషులు పడిన తిరిగి వచ్చే పరిస్థితి లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు, సెబ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పంచాయతీలో తీర్మానం లేదని చెరువును ఎందుకు తవ్వుతున్నారో కూడా తెలియదని చర్చించుకుంటున్నారు. గ్రామ సర్పంచి గంగుల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో తవ్వకాలు ముమ్మరంగా సాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత వారం రోజులుగా చింకాల చెరువును తవ్వి మట్టిని సదరు సర్పంచ్ శింకపాలెం ఐస్ ఫ్యాక్టరీ ప్రక్కన ఉన్న మూడు ఎకరాల స్థలంలో డంపింగ్ చేస్తున్నాడని చెప్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా రేపల్లె నగరం చెరుకుపల్లి సజ్జావారిపాలెంలో ఇల్లు నిర్మించుకునే వారికి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మట్టిని అమ్ముకుంటున్నారు. ట్రాక్టర్ మట్టి లోడింగ్ చేస్తే రూ.1000 వసూలు చేస్తున్నారు. సొంత జెసిబి సొంత ట్రాక్టర్లను పెట్టుకొని అధికారపార్టీ సర్పంచ్ మట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రోజుకి 150 నుండి 200 ట్రాక్టర్ల వరకు మట్టి తరలింపు జరుగుతుంది. చెరువు మట్టి అమ్మకం మీదే గత వారం రోజులుగా సుమారు రూ.70 లక్షల రూపాయల వరకు ప్రభుత్వ ఆదాయం కొల్లగొట్టినట్టు అంచనా వేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఆయా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక వైసిపి కీలక నేతల హస్త ఉందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.

పశుపక్షాదుల నుంచి వ్యాధులు సక్రమించకుండా చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : పశుపక్షాదుల నుంచి ప్రజలకు వ్యాధులు సంక్రమించకుండా అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. జూనోటిక్ కమిటీ సమావేశము స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జరిగింది. ప్రజారోగ్యం పరిరక్షణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ నెల ఆరో తేదీన జూనోటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెంపుడు జంతువులకు టీకాలు వేయాలన్నారు. జంతువుల నుంచి ప్రజలకు పలు వ్యాధులు సంక్రమిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ముఖ్యంగా పెంపుడు కుక్కల నుంచి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. ఇందుకోసం అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పశువైద్యశాలల్లో టీకాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 11 వేల రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు పశు వైద్యశాలల్లో సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణ ప్రాంతాలలో వీధి కుక్కల సంతతిని నియంత్రించడానికి కుటుంబ నియంత్రణకు శస్త్ర చికిత్సలు నిర్వహించాలన్నారు. జూనోటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడానికి అన్ని చర్యలు తీసుకున్నామని సంబంధిత శాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. జంతువులు, పక్షుల వలన వచ్చు జబ్బులను నివారించాలన్నారు. పక్షుల నుంచి బర్డ్ ఫ్లూ వ్యాధి సంక్రమించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జూనోటిక్ జబ్బుల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక మేరకు జిల్లా స్థాయిలో వార్షిక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశములో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. ఎస్ విజయమ్మ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ యం. హనుమంతరావు, డి.ఐ.ఓ డాక్టర్.టి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో సామాజిక బాధ్యత కల్గి ఉండాలి

మన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థులు ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. అల్లూరి సీతారామ రాజు 126వ జయంతి కార్యక్రమం జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. తొలుత అల్లూరి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారిని కె.లక్ష్మీశివజ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిని జె.రాజదిబోరా, కలెక్టరేట్ ఏ ఓ కె.గోపికృష్ణ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. తెలుగు వీర లెవరా అంటూ.. మన్యంలో దేశభక్తిని రగిలించిన మన్యం వీరుడుగా అల్లూరి సీతారామరాజు చరిత్రలో నిలిచిపోయారని జిల్లా రెవెన్యూ అధికారిని కె.లక్ష్మీశివజ్యోతి అన్నారు. స్వాతంత్రం కొరకు ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాలన్నారు. నేడు భారతదేశం సుస్థిరంగా ఉండడానికి ఆయన చేపట్టిన ఉద్యమం ఎంతో కీలకమైందని అభివర్ణించారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో ఆయన కృషి అభినందనీయమన్నారు. తన చిన్న వయసులోనే దేశ స్వాతంత్రంకొరకు ఉద్యమం వైపు అడుగులు వేశారన్నారు. తన జీవితాన్ని లెక్కచేయకుండా మదినిండా దేశభక్తిని నింపుకొని మన్యం ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన ఖ్యాతి ఆయనదేనన్నారు. నేటి విద్యార్థులు ఆయన బాటలో నడవాలన్నారు. అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిని జె.రాజదిబోరా చెప్పారు. నేటి యువత తారతమ్యాలు, భేదాభిప్రాయాలు లేకుండా ఐకమత్యంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిఎం శ్రీలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతే విజయ మంత్రం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టి పారదర్శకతతో విధులు నిర్వహించి విజయవంతంగా సంవత్సరకాలం పూర్తి చేసుకున్న చీరాల తహశీల్దార్ జి. ప్రభాకరరావుకు పలువురు అధికారులు, అనధికారులు, వివిధ రాజకీయ పక్షాల వారు అభినందనలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో కేకును కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి సక్రమంగా విధులు నిర్వర్తించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన

విశాలాంధ్ర - యద్దనపూడి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుభాషిణి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో డెంగీ వ్యాధి నివారణ గురించి ప్రజలలో చైతన్యం కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ టీవీఎస్ ప్రసాద్, హెచ్‌ఈఓ జయకుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలను కులాల వారీగా జనగణన చేయండి

విశాలాంధ్ర - చీరాల : దేశంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను భారతదేశ సమస్యగా భావించి బీసీల జనాభా ప్రకారం చట్ట సభల లోకి వెళ్లేందుకు, కులాల వారీగా జనగణన జరగాలని బిఎస్పీ చీరాల ఇంచార్జి గొర్రెపాటి రవికుమార్ అన్నారు. విజయవాడలో జరిగే బహుజన సమాజ్ పార్టీ బీసీల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశ కరపత్రాన్ని మంగళవారం రవికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కరిజమే సిద్ధాంతంగా ఏర్పడిన బియస్పి ద్వారానే బహుజనులకు న్యాయం జరుగుతుందని, తాత్కాలిక ప్రయోజనాలకు,అధికారం లేని పదవులకు ఆశపడి మోసపోకుండా మన మహాపురుషులు త్యాగాల ఫలితంగా ఏర్పడిన బహుజన సమాజ్ పార్టీ ద్వారా నిజమైన రాజ్యాధికారాన్ని సాధించేందుకు కలసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షైక్ బాజీ షరీఫ్,సీనియర్ నాయకులు కుంచాల పుల్లయ్య, పఠాన్ అబ్దుల్ కలాం, షరీఫ్,జగదీశ్, పృధ్విరాజ్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహనీయులకు జనసేన ఘన నివాళి

విశాలాంధ్ర - బాపట్ల : మన్యం వీరుడు,స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా సూర్యలంక రోడ్‌లో ఆయన విగ్రహానికి ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తనను నమ్మిన తన సామాజిక వర్గం కోసం తనకు ప్రాణహాని ఉందని తెలిసి కూడా తన ప్రాణాలను లెక్కచేయకుండా నిరాహార దీక్షలో కూర్చొని ప్రాణాలను కోల్పోయిన మహనీయుడు వంగవీటి మోహన్‌రంగా అంటూ ఆయన 76 వ జయంతి సందర్భంగా భీమావారిపాలెం లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, కత్తి నాగలక్ష్మి, బంద్రేడ్డి రజనీ, గోగన ఆదిశేషు, షేక్ కరీం,ఊసా ప్రసాద్,రౌతు రాము, ఆళ్ళ అంజయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ పథకాలు: కోన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం, కర్లపాలెం : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి జగనన్న సురక్ష కార్యక్రమంతో సంక్షేమ పథకాలు అందనున్నాయని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని చందోలు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారని చెప్పారు. అర్హులు ఉండి సంక్షేమ పథకాలు పొందని వారు ఉంటే వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, ఎంపీపీ షేక్ బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమద్ హుస్సేన్, డీపీవో రాంబాబు, తహశీల్దార్ కవిత, ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ, గ్రామ సర్పంచ్ గౌరీదేవి విజయ కుమారి మునీర్, పంచాయతీ కార్యదర్శి శేషగిరిరావు, వీరేంద్రబాబు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువకులు నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకొని సమాజంలో జరిగే అన్యాయాలను ఎదిరించి మంచివైపు నిలబడి నేరాలను అదుపు చేయడానికి పోలీస్‌లకు సహకరించాలని ఏఆర్ డీఎస్పీ ఏమ్.డి.హెచ్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పోలీస్ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి సీఐ ఏ.శ్రీనివాస్ , డి.సి.ఆర్.బి సీఐ పి.బాలమురళి కృష్ణ , అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధరావు , వెల్ఫేయిర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయాక్, డి.పీ.ఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి జయంతి

విశాలాంధ్ర - మార్టూరు : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మార్టూరు గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ తస్నీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజ 125 వా జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం కార్యదర్శి మీరావలి జూనియర్ అసిస్టెంట్ హర్షవర్ధన్, సుబ్బరాజు గ్రామ సచివాలయం సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

అల్లూరి పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : అల్లూరి పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా పట్టణంలోని సూర్యలంక రోడ్డులో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి వేగేశన నివాళురల్పించారు. అదేవిధంగా క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సేవ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు కొణిజేటి రోశయ్య : మంత్రి

మహాత్మగాంధీ, రోశయ్య విగ్రహాలను ఆవిష్కరిస్తున్న కె.వి.పి రామచంద్రరావు, మంత్రి నాగార్జున తదితరులు

విశాలాంధ్ర - వేమూరు : రాజకీయాల్లో మచ్చలేని నాయకునిగా సుదీర్ఘ ప్రస్థానం చేసిన కొణిజేటి రోశయ్య ఈతరం రాజకీయ నాయకులకు ఎంతో ఆదర్శనీయులని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు మేరుగు నాగార్జున పేర్కొన్నారు. మంగళవారం వేమూరు శ్రీ కన్యక పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గాంధీ, కొణిజేటి రోశయ్య విగ్రహాలను మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావుతో కలిసి మంత్రినాగార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో నాగార్జున మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య గ్రామస్థాయి నుంచి మంత్రిగా ముఖ్యమంత్రిగా గవర్నర్ స్థాయివరకు ఎదిగిన తీరు అభినందించదగిన విషయం అన్నారు. ఆయన స్వగ్రామమైన వేమూరు నియోజకవర్గం నుంచి తాను ప్రాతినిధ్యం వహించటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. రోశయ్య ఆశయ సాధన కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరో ముఖ్యఅతిథి మాజీ ఎంపీ కెవిపి రామచంద్ర మాట్లాడుతూ విద్యార్థి నాయకుడి నుంచి రోశయ్య ఎదిగిన తీరు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా పనిచేసిన రోశయ్య ప్రజాధనానికి జవాబు దారితనంగా ఉండేవారు అన్నారు. భావితరాలను రుణగ్రస్తులుగా చేయటం భావ్యం కాదనే ఉద్దేశంతో ఏనాడు ఆర్థిక మంత్రిగా ఓవర్ డ్రాఫ్ట్ కు వెళ్లలేదని గుర్తు చేశారు, అటువంటి మహనీయుని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెనాలి ఎమ్మెల్యే అన్నబత్తిని శివ కుమార్, గుంటూరు ఎమ్మెల్యే మద్దాలగిరి, మాజీ ఎమ్మెల్యేలు ఆమంచి కృష్ణమోహన్, దేవినేని మల్లికార్జున రావు, ఏపీఐఐసీ చైర్మన్ శివ సుబ్రహ్మణ్యం, తెలంగాణ పోలీస్ వెల్ఫేర్ కాబటి దామోదర్ గుబ్బ చంద్రశేఖర్, జక్కంపూడి రాజా, రేపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ విశ్వనాథ్ గుప్తా, కొణిజేటి శివ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చందు సాంబశివుడు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వేమూరు మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్‌రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏడుకొండలు, వేమూరు, అమర్తలూరు ఎంపీపీలు యల్లమాటి మోహన్, రాపర్ల నరేంద్ర,సీనియర్ పార్టీ నాయకులు దాది సుబ్బారావు, దాసరి ముత్తయ్య, డేవిడ్ విజయ్ కుమార్, దున్న మేరీస్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు, జాలాది శోభన్ కుమార్ ఆర్యవైశ్య సంఘాల నాయకులు ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

అల్లూరి జయంతిలో చంద్రబాబుతో వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : విజయవాడ ఏ కన్వెన్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు వేడుక జరిగింది. బాపట్ల టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతో ముచ్చటించారు. అల్లూరి పోరాట స్ఫూర్తితో పనిచేయలని సూచించినట్లు తెలిపారు.

అల్లూరి స్ఫూర్తితో పయనిద్దాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు స్ఫూర్తితో పయనిద్దామని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. అల్లూరి 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూర్యలంక రోడ్‌లో ఉన్న అల్లూరి విగ్రహానికి ఎమ్మెల్యే కోన పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన త్యాగాన్ని కొనియాడారు. అల్లూరిలో ఉన్న పోరాట స్ఫూర్తి నాయకత్వ లక్షణాలు నేటి యువతకు ఎంతో ఆదర్శనీయం అన్నారు. అల్లూరి జీవితం చరిత్ర అని ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని తెలుసుకోవాలన్నారు. బాపట్ల క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు మంతెన ఆనందగజపతిరాజు, కార్యదర్శి భాస్కర్ రాజు, కనకరాజు, హరే రామరాజు, జయనాగరాజు, విష్ణురాజు, నటరాజు, శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.

యానిమేటర్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : నల్లమోతువారిపాలెం డ్వాక్రా యానిమేటర్ రమాదేవి అవినీతికి అంతం లేదని చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కేశవనారాయణ, ఈవోపీఆర్డీ ఎలీషాబాబుకు మహిళలు ఫిర్యాదు చేశారు. గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష గ్రామంలో పలు సమస్యలను గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. డ్వాక్రా మహిళల పట్ల యానిమేటర్ రమాదేవి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తూ పేద మహిళలను లంచం కోసం అనే విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. రమాదేవి నుంచి మాకు విముక్తి కల్పించాలని ఎంపీటీసీ తాండ్ర సాంబశిరావును మహిళలు కోరారు. సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఎవరూ ప్రవర్తించిన సహించబోమని రమాదేవి పై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రాణాంతక డెంగీ వ్యాధి పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కూచినపూడి పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ ప్రణవీ, సూపర్వైజర్ మురళి సూచించారు. కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ వ్యాధి నివారణ మాసోత్సవాల పై మంగళవారం మండలంలోని కూచినపూడి పీహెచ్సీలో డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గునియా, మెదడువాపు లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలను వాడాలన్నారు. ఇళ్లలోను, పరిసర ప్రాంతాల్లోనూ నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరగకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచిత రక్తపరీక్షలు చేయించుకోని చికిత్సలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పొగాకు రహిత సమాజం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శాంతికొండ, పీహెచ్ఎన్ విజయ సుశీల, హెచ్ఈఅర్ రామయ్య, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిఎస్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

అప్పికట్లలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలో అప్పికట్ల గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎంపీడీవో రాధాకృష్ణ, తహశీల్దారు శ్రీదేవి ధృవీకరణ పత్రాలు అందజేశారు. అపికట్ల సర్పంచ్ గుత్తికొండ రజనిరాజేష్ ఆధ్వర్యంలో సచివాలయం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్యేక అధికారి శేషుకుమార్ మాట్లాడుతూ అల్లూరి ఆత్మ త్యాగం, పోరాట స్ఫూర్తి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో, కార్యదర్శి జిలాని,వార్డు సభ్యులు, మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత మెరుగైన సేవలు

విశాలాంధ్ర - బల్లికురవ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో జగనన్న సురక్ష పథకాన్ని తీసుకువచ్చారని ఈ పథకం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని శాపు నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం నక్కబొక్కలపాడు,చెన్నుపల్లి గ్రామంలో వైఎస్ఆర్ సురక్ష పథకం ద్వారా మంజూరైన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ముందుగా విప్లవ వీరుడు స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ జగనన్నకు ప్రజలంతా మరొకసారి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి నక్కబొక్కలపాడు గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల బులిరామయ్య, చెన్నుపల్లి గ్రామ సర్పంచి ఏల్చూరి శివపార్వతి హరిబాబు,తాసిల్దార్ రవిబాబు,ఎంపీడీవో కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు,మండల వ్యవసాయ అధికారి ఎస్పీపీ కుమారి,పంచాయతీ కార్యదర్శి సీతామహాలక్ష్మి, నాయకులు మండల జెసిఎస్ ఇన్చార్జి టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి రంగా అందరివాడు

విశాలాంధ్ర - చీరాల : వంగవీటి మోహనరంగ కాపులకు మాత్రమే నాయకుడు కాదని, అన్ని కులాలలోని పేదలకు ఆయన ఎంతో సేవ చేశారని రాష్ట్రవ్యాప్తంగా ఎందరో అభిమానులను సంపాదించుకొన్న మహా నాయకుడని కాపు సంక్షేమ యువసేన జిల్లా అధ్యక్షులు గోకుల్ కిరణ్ అన్నారు. చీరాలలో కాపు సంక్షేమ యువసేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. చుండూరు వాసు,చుండూరు రామకృష్ణ, రావూరి బాలాజీ,రామారావు, తస్నీరు సుబ్రమణ్యం, గుంటముక్కల నాగేశ్వరరావు, మామిడాల శ్రీనివాసరావు, జనసేన నాయకులు గూడూరు శివరామప్రసాద్ పాల్గొన్నారు.